

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891- 2844000

మే 29 -జూన్ 4 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 17 | పేజీలు : 6


## ప్లాస్టిక్ వాడకాన్ని మానండి

# భూమి జీవ జాలాన్ని కాపాడండి

**అవగాహన సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి ఉదయ్ ఉమేష్ లలిత్**





**ఏయూ న్యూస్, మే – జూన్ :** ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని మానివేసి భూమి జీవజాలాన్ని కాపాడుకోవాలని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ పిలుపునిచ్చారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో





ఏయూ కన్వెన్షన్ సెంటర్ హాల్లో జూన్ 2న పర్యా వరణం "ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టి పర్యావరణాన్ని రక్షించడం, అసంఘటిత కార్మికులు సంబంధిత అంశాలు" అనే అంశంపై భారీ న్యాయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుప్రీం కోర్టు జడ్జి ఉదయ్ ఉమేష్ లలిత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్రభావాలను, అది పర్యావరణానికి ఏవిధమైన నష్టం కలిగిస్తుంది అనేది

తరువాయి 2లో

## వెబ్‌సైట్‌లో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల మెరిట్ జాబితా



ఏయూ న్యూస్, ( మే–జూన్): ఆంధ్ర విశ్వవిద్యాలయం వివిధ ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీలో మెరిట్ జాబితాను ఆంధ్ర విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. గతేడాది జులై 31న జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్‌కు సంబంధించిన మెరిట్ జాబితాను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బటన్ నొక్కి జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, కంప్యూటర్ సెంటర్ సంచాలకురాలు ఆచార్య కె.రమాసుధ, డిప్యూటి రిజిస్ట్రార్ ఎల్. మంజుల పాల్గొన్నారు.

## పలు విభాగాలలో రిజిస్ట్రార్ ఆకస్మిక తనిఖీలు

**విభాగానికి హాజరుకాని పరిశోధకులపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశం**

వార్త 2లో



## కళాకారులకు ఉపయుక్తంగా ఓపెన్ ఎయిర్ థియేటర్

**ఆధునీకరణకు 9.05 లక్షలు విరాళం అందించిన కోరమండల్ పెయింట్స్**

**వీసీ ప్రసాద రెడ్డికి చెక్‌ను అందించిన సంస్థ ఎం.డి ఎ.సత్యనారాయణ**



**ఏయూ న్యూస్, ( మే–జూన్):** కళాకారులకు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఉపయుక్తంగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మకమైన కె.వి గోపాల స్వామి ఆరుబయలు రంగస్థలం (ఓపెన్ ఎయిర్ థియేటర్)ను అభివృద్ధి చేసి అందుబాటులోనికి తీసుకురానున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో కోరమండల్ పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సత్యనారాయణతో సమావేశమయ్యారు. విశాఖనగరంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, కళలకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహాన్ని అందించే విధంగా ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను ఆధునీకరించడం జరుగుతోందన్నారు. త్వరలో పూర్తి స్థాయిలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించే విధంగా అందుబాటు లోనికి తీసుకువస్తామన్నారు. కోరమండల్ పెయింట్స్ సంస్థ సామాజిక బాధ్యతగా ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో కుర్చీలు ఏర్పాటు చేయడానికి రూ 9.05 లక్షలను విరాళంగా అందించించి. దీనికి సంబంధించిన చెక్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.సత్యనారాయణ వీసీ ప్రసాదరెడ్డికి అందజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి లో భాగం ఆయ్యే అవకాశం తమకు కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం తమ సంపూర్ణ సహకారాన్ని ఏయూకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, థియేటర్ ఆర్ట్స్ విభాగాధిపతి ఆచార్య ఎన్.సత్యనారాయణ, కోరమండల్ పెయింట్స్ ప్రతినిధి ఏ.అలేఖ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున సత్య నారాయణ, అలేఖ్యలను సత్కరించారు.

# ఏయూ నిర్ణయానికి జాక్ ప్రశంసలు

- దశాబ్దాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపారు
- ప్రశాంతమైన క్యాంపస్‌గా ఏయూను తీర్చి దిద్దుతున్నారు
- ఏయూ అధికారుల సాహసోపేత నిర్ణయంపై జాక్ సభ్యుల హర్షం



**ఏయూ న్యూస్, ( మే–జూన్):** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతున్న ఏయూ అధికారుల నిర్ణయాలు హర్షదాయకమని ఏయూ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ప్రశంశించారు. మే 31న ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వీరు పరిశీలించారు. జేఏసీ చైర్మన్ ఆచార్య జాలాది రవి మాట్లాడుతూ ఏయూను ప్రశాంతమైన క్యాంపస్‌గా తీర్చి దిద్దడానికి ఏయూ అధికారులు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలను స్వాగతించారు. ఇంజినీరింగ్ కళాశాల హాస్టళ్ల సమీపంలో అసాంఘిక కార్యక్రమాలకు స్థావరాలుగా మారిన ముళ్లపొదలు, తుప్పలు తొలగించడంపై

తరువాయి 2లో

## ప్లాస్టిక్ వాడకాన్ని మానండి.....

మొదటి పేజీ తరువాయి




వివరించారు. పూర్వం ప్రజలు ప్రకృతిని, భూమిని పూజించే వారని, అదే స్ఫూర్తితో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి భూమండలాన్ని రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉధృతం చేయాలని, నేటితరం నుండే అది ప్రారంభం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమానుల్లా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తప్పనిసరిగా మానుకోవాలని, అందరూ నిర్ణయంచుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. న్యాయ సేవాధికార సంస్థలు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్ జనరల్ వి. శ్రీరామ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు తగ్గించుకోవాలని విశాఖనగరాన్ని సిటీ ఆఫ్ డెస్టినీ అంటారని, నగరాన్ని శుభ్రంగా ఉంచుకుంటే పర్యాటకులు అధికంగా వస్తారన్నారు. ఫలితంగా ఆటో డ్రైవర్లకు, టాక్సీ వాలాలకు ఉపాధి పెరుగుతుంద న్నారు. కార్మికులకు అన్యాయం జరిగితే న్యాయం కోసం ఎక్కడికో వెళ్లనవసరం లేదని, న్యాయ వ్యవస్థే కార్మికుల వద్దకు వస్తుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి. వి. జి. డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఏదైనా ఒకటి కనుగొన్నప్పుడు వాటివలన ఉపయోగాలతో పాటు, నష్టాలు కూడా ఉంటాయన్నారు. అదే విధంగా ప్లాస్టిక్‌ను సరైన పద్ధతిలో వాడక పోవడం వలన లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మైక్రాన్ కంటే తక్కువ పరిణామంలో ప్లాస్టిక్ కవర్లు తయారు చేయడం వలన పర్యావరణం దెబ్బ తింటుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించడంతో పాటు, మొక్కలు విరివిగా పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సులో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, జిల్లా జడ్జి హరిహరనాథ్ శర్మ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. కె. వి. బుల్లికృష్ణ, కలెక్టర్ ఎ. మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, డీసీపీ ముమీత్ సునీల్, వివిధ రంగాలకు చెందిన కార్మికులు, మేధావులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏయూ నిర్ణయానికి జాక్ ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి

హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలంలో ఇప్పటికే బధ్రతను పటిష్టం చేస్తూ, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపారన్నారు. ఏయూ అధికారులు మరో అడుగు ముందుకు వేసి దాదాపు ఐదు దశాబ్దాలుగా ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న నిర్జన ప్రదేశాలను శుభ్రం చేయడం విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చి దిద్దడం మంచి పరిణామమన్నారు. జేసే అధ్యక్షుడు డాక్టర్ జి. రవికుమార్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వర్సిటీ భూములను పరిరక్షిస్తూ విద్యార్థులకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించే పార్క్‌లను, ఔషధవనాలను అభివృద్ధి చేయాలని కోరారు. విశ్వ విద్యాలయం అధికారులు విద్యార్థులకు, సమా జానికి ఉపయుక్తంగా చేపట్టే ఇటువంటి కార్యక్రమాలకు తాము సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నామన్నారు. కొంత మంది సంఘ విద్రోహ శక్తులు, విశ్వవిద్యాలయం అభివృద్ధి నిరోధకులు బ్లాక్ మెయిలర్స్ కావాలని చౌకబారు విమర్శలు చెయ్యడాన్ని ఖండిస్తున్నామన్నారు. వారు ఏయూ అభివృద్ధిని చూసి ఈర్ష్యతో, అసూయతో కుళ్లిపోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు పి. అప్పలరావు, ఒమ్మి రామారావు, వై. రెడ్డి, సుబ్రహ్మణ్యం, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన మానవత ప్రతినిధులు

### రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్‌తో మర్యాదపూర్వక భేటీ



**ఏయూ న్యూస్, మే - జూన్,:** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్. రామ చంద్రారెడ్డితో కూడిన సభ్యుల బృందం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్‌తో భేటీ అయ్యారు. సంస్థ చేపట్టే కార్యక్రమాలకు సహకారం, తోడ్పాటును అందించడం పట్ల సంస్థ నిర్వాహకులు రిజిస్ట్రార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విశాఖ కేంద్రంగా మానవత సంస్థ నిర్వహించే కార్యక్రమాల వివరాలను రిజిస్ట్రార్‌కు వివరించారు. సమాజానికి ఉపయుక్తంగా నిలచే ప్రతీ కార్యక్రమంలో ఏయూ తన సహకారాన్ని అందిస్తుందని రిజిస్ట్రార్ తెలిపారు.

# పలు విభాగాలలో రిజిస్ట్రార్ ఆకస్మిక తనిఖీలు

- పరీక్ష కేంద్రాల పరిశీలన
- విభాగానికి హాజరుకాని పరిశోధకులపై
- క్రమశిక్షణా చర్యలకు ఆదేశం
- రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్



**ఏయూ న్యూస్, మే - జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పలు విభాగాలను పరీక్ష కేంద్రాలను రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ జూన్ 3 దయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆచార్యులు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. సిబ్బంది విధులకు సక్రమంగా, సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. విధినిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేదిలేదని చెప్పారు. అనంతరం పరీక్ష



కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో, పటిష్టంగా పరీక్షలు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు.

పరిశోధకులపై ఆగ్రహం.....

కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో పలువురు పరిశోధకులు సక్రమంగా హాజరు కాక పోవడం రిజిస్ట్రార్ గమనించారు. ఫుల్‌టైం పరిశోధకులు విధిగా విభాగాలకు హాజరు కావాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా మూడు రోజులు గైర్హాజరు అయిన వారిని వివరణ కోరాలని, వరుసగా రెండు వారాలు విభాగానికి హాజరు కాని పరిశోధకుల పేర్లు తొలగించాలని సూచించారు. సమగ్ర నివేదికను ప్రిన్సిపాల్‌కు పంపాలన్నారు. ఫుల్‌టైం పరిశోధకులుగా ప్రవేశం పొందినవారు తరువాతి కాలంలో ఉద్యోగాలు పొందితే పార్ట్‌టైం కు మార్చుకోవాలని, లేని పక్షం లో వారి పేర్లు తొలగించాలని విభాగాధిపతికి సూచించారు.




ANDHRA UNIVERSITY ALUMNI AAA ASSOCIATION

## ఏయూ ఒక బంగారు లోకం



యు.వి.ఎన్. రాజు
సివిల్ ఇంజినీర్

**ఏయూ న్యూస్, మే - జూన్ :** అత్యుత్తమ విద్యా సంస్థ ఆంధ్రా యూనివర్సిటీ అని, ఏయూ అనేది బంగారులోకం వంటిదని, ఇక్కడ సీటు దొరకడం ఎంతో అదృష్టంగా భావించే వారమని ఏయూ పూర్వ విద్యార్థి యు. వి. ఎన్ రాజు అన్నారు. ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్‌లో 1960లో రెండో బ్యాచ్ సివిల్ ఇంజినీరింగ్ చేశారు. విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, గర్భాం గ్రామం. అక్కడే ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. అనంతరం ఇంటర్ విశాఖపట్నం ఏవీఎన్ కళాశాలలో పూర్తి చేశారు. ఇంజినీరింగ్ రెండో బ్యాచ్‌లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. పి. డబ్ల్యు. డి డిపార్ట్‌మెంట్ లో జె. ఈగా తొలి ఉద్యోగంలో చేరారు. నల్లమల అటవీ ప్రాంతం లో నీటి పారుదల కాలువ విభాగం లో పనిచేశారు. 6 నెలల పాటు మీడి యం ఇరిగేషన్ లో సర్వే చేశారు. అనంతరం విశాఖపట్నం పోర్టు విస్తరణ పనుల్లో పనిచేశారు. హార్బర్ విస్తరణ పనుల కోసం మూడేళ్లు పనిచేశారు. అనంతరం రైల్వేలో సీనియర్ డీఈఎన్ గా పని చేశారు. డిప్యూటీ చీఫ్ ఇంజినీరు, ఓపెన్ లైన్ నిర్మాణంలో పనిచేశారు. 8 సంవత్సరాలు చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి 1997లో పదవీ విరమణ చేశారు. వాల్టేర్ డివిజన్ 125 సంవత్సరాల వేడుకలు నిర్వహించిన సందర్భంగా ఆయనకు అవార్డు ఇచ్చి సత్కరించారు. సివిల్ ఇంజినీరింగ్ పనులు ఎంతో పకడ్బందీగా నిర్వహించడం వలన మచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. రైల్వే ట్రాక్, వంతెనలు ఫ్లై ఓవర్‌లు, భవనాలు, లోకో షెడ్లు, రాయపూర్ నుండి విజయనగరం వరకూ డబుల్ రైల్వే లైన్ నిర్మాణంలో రాజు కీలక పాత్ర పోషించారు. కోరాపుట్, రాయగడ కొత్త రైలు మార్గం స్టీల్ ప్లాంట్ ఎన్‌టీపీసీ వైజాగ్, టన్నెల్స్ నిర్మించడంలో అతని అనుభవం ఎంతో ఉపయోగపడింది. ఆయన చేసిన ఉత్తమ పనికి రైలే జీఎం అవార్డు అందుకున్నారు. కె.కె. లైన్ నిర్మాణంలోను ఎం.డి. రిట్స్ నగదు అవార్డు, ప్రశంశ పత్రం అందుకు న్నారు. కోరాపుట్ -రాయగడ రైల్వే లైన్ వేసేందుకు ప్రాథమిక సర్వే కూడా ఇతని సారధ్యంలోనే జరిగిం ది. ఈ సర్వే రికార్డు సమయంలో పూర్తి చేశారు.

బి. ఎ. ఆర్. ఎస్. వై. ఎల్ సలహాదారుగా, ఆర్ఐటీఇఎస్ సలహదారుడిగాను, యు. ఎ. ఎన్. ఆర్. సి సంస్థ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్‌గానూ పనిచేశా రు. ఐ. బి. ఇ., ఐ. సి. ఐ., ఏ. సి. సి. ఇ. లో సభ్యుడిగా ఉన్నారు. పూర్వ విద్యార్థిగా తాను సహకారం అందిం చేం దుకు అల్యూమ్నీ అసోసియేషన్ ద్వారా తన వంతు సహకారం అందిస్తాన న్నారు. అలాగే విద్యార్థులకు తన అనుభవంతో గెస్ట్ లెక్చర్ ఇచ్చేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు.






# పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

## రెక్టార్ ఆచార్య కె. సమత





ఏయూ న్యూస్, (మే-జూన్) : ఆంధ్రవిశ్వవిద్యా లయంలో నిర్వహించే పరీక్షలను పక్డబందీగా నిర్వ హించాలని రెక్టార్ ఆచార్య కె. సమత అన్నారు. మే 31న ఆమె సైన్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల ను స్వయంగా తనిఖీ చేసి, పరీక్షలు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షలు పటిష్టం గా నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వృక్ష శాస్త్ర పరీక్ష కేంద్రాలను రెక్టార్ పరిశీలించారు.

## మ్యాథమెటిక్స్, ఎ.ఫార్మశీ , బిటెక్ ఫలితాలు వెల్లడి

ఏయూ న్యూస్, ( మే-జూన్): ఆంధ్రవిశ్వవిద్యా లయంలో నిర్వ హించిన మ్యాథమెటిక్స్ సప్లిమెంటరీ పరీక్షలు మార్చి లో నిర్వహించిన ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ ఫలి తాలు వర్సిటి అధికార్లు వెల్లడించారు. ఎంఎస్సీ అప్లైడ్ మ్యాథమెటిక్స్ సెకండ్ సెమిస్టర్ 1-2 సప్లిమెంటరీ పరీక్షలు ఏప్రిల్ నిర్వహించారు. ఈపరీక్షల ఫలి తాలు కూడా ఏయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఎం.ఫార్మశీ రెండవ సెమిస్టర్ 1-2 రెగ్యులర్, సపి మెంటరీ పరీక్షలు ఫిబ్రవరిలో జరి గాయి ఈపరీక్షఫలితాలు వెబ్‌సైట్ విద్యార్థులకు అందుబాటులో ఉంచా రు. బిటెక్, బిటెక్ ప్లస్ ఎంటెక్ మూడవ సెమిస్టర్ 2-1 జనవరి 2022 లో జరిగిన రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు బి.ఆర్క్ మూడవ సెమిస్టర్ 2-1 జనవరి 2022 లో జరిగిన రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షులు ఫలి తాలు విద్యార్థులకు ఏయూ వెబ్‌సైట్ ఉంచినట్లు వర్సిటి అదికార్లు తెలిపారు.

## ఎం.పి.ఇడీ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



ఏయూ న్యూస్, మే-జూన్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎం.వి.ఇడీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమం జూన్ 2న వ్యాయామ విద్యా విభాగంలో నిర్వహించారు. ఏయూ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెన్ ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగం హెడ్ డాక్టర్ ఏ పల్లవి చేతుల మీదుగా విద్యార్థులకు ట్రాక్ షూట్, షూ, విజిల్, తదితర క్రీడా దుస్తులు, పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈడీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏయూపై అసత్య ఆరోపణలు చేస్తే సహించం



## టీడీపీ నాయకులకు వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ హెచ్చరిక

ఏయూ న్యూస్, ( మే-జూన్): ఏయూ పై టీడీపీ అసత్య ఆరోపణలు చేస్తే సహించమని వైఎస్ఆర్ సిపి స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు. అన్నారు. ఆంధ్ర యూని వర్సిటీ అభివృద్ధిని చూసి ఓర్వలేక తెలుగు దేశం పార్టీ అసత్య ఆరోపణలు చేస్తుందని, గీతం అభివృద్ధి కోసం ఆంధ్ర యూనివర్సిటీపై విమర్శలు చేస్తుందన్నారు. ఈ మేరకు జూన్ 2న వైఎస్ఆర్ సిపి స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు అధ్వర్యంలో ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో విలేకరులతో మాట్లాడారు. ఆంధ్ర యూనివర్సిటీ కి రావాల్సిన బ్లాక్ గ్రాంట్ నిధులను పసుపు కుంకుమ పేరుతో కోట్లాది రూపాయల దోపిడి చేసిన తెలుగు దేశం పార్టీ ఆంధ్రా యూనివర్సిటి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రభత్వ హయాంలోనే సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్న వాటిని గాలికొదిలేసి పబ్బం గడుపుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యా లయం ఇంజినీరింగ్ హాస్టల్స్ వెనుక 40 సంవత్సరాలు నుండి ఎవరు లోనికి ప్రవేశించలేని దట్టమైన పొదలను అకతాయాలకు, అసాంఘిక కార్యక్రమా లకు బయట వ్యక్తులకు అడ్డాగా ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను సంవత్సరం నుండి యూనివర్సిటీ సెక్యూరిటీ, పోలీస్ వారి సహకారం తో కంట్రోల్ తీసుకోని “ నాడు -నేడు “ భాగంగా క్లీన్ యూనివర్సిటీ పనులను గత 13 రోజులు నుండి 7జేసీబీలు, 4 ట్రిప్పర్లతో తుప్పలను తొలగించి విద్యార్థులకు ప్రశాంతత కల్పించే వాతావరణం పునరిద్ధరించారన్నారు. దీనిని కూడా టీడీపీ రాజకీయం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. టీడీపీ లేని పోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని, దమ్మంటే బహిరంగ విచారణకు రావాలని సవాల్ విసిరారు. ఏయూపై అసత్య ఆరోపణలు చేసే టీడీపీ నాయకులు, 2014నుంచి 2019లో తెలుగు దేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. మీరు ఏ స్థలం గురించి అసత్య ఆరోపణ లు చేస్తున్నారో ఆ స్థలం పక్కన మీరు 2017 లొ మహానాడు జరుపుకున్నా రు. అప్పుడు గుర్తు రాలేదా అసాంఘిక కార్యకలాపాలు. గౌరవ ఆంధ్ర యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి. డి. ప్రసాద్ రెడ్డి ఆంధ్ర యూనివర్సిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, గీతం అభివృద్ధి కుంటుపడుతుందనే ఈర్శ్యతో ఏయూ పై దుష్ప్రచారం చేస్తున్నార న్నారు. ఆంధ్ర యూనివర్సిటీ అభివృద్ధి లో బాగంగా గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో అమెరికన్ కార్నర్, ఇంక్యుబేషన్ సెంటర్, ఆన్ లైన్ పరీక్ష కేంద్రాలు, నూతన హాస్టల్స్ నిర్మాణం, స్టార్ట్ అప్ కంపెనీలు, మెరైన్ పరిశోధన కేంద్రం, ఆక్వా ల్యాబ్, పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేస్తుంటే ఇలా విమర్శించడం, అడ్డుకోవాలని ప్రయత్నించటం సమంజసం కాదన్నారు. గౌరవ ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే ఈర్శ్య తో పిచ్చి మాటలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్య క్రమం లో వైఎస్ఆర్ సీపీ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు బత్తుల నిశేక్, మాధవ్ రెడ్డి, జాని, నమ్మి లక్ష్మణ్, దువ్వి హరీశ్ పాల్గొన్నారు.



## ఈ వారం డాక్టరేట్లు

### తెలుగు విభాగంలో బి. లక్ష్మణరావుకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే-జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం తెలుగు విభా గంలో పరిశోధన చేసిన బి. లక్ష్మణరావునకు పిహెచ్‌డి అవార్డు వచ్చిం ది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పిహెచ్‌డి అవార్డు ప్రోసీ డింగ్ ను లక్ష్మణరావునకు ఇచ్చి అభినందనలు తెలిపారు.

### రసాయన శాస్త్ర విభాగంలో వండాన అనితకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే-జూన్** : ఆంధ్ర విశ్వవిద్యాల యంలో రసాయ న శాస్త్రం విభా గం పరిశోధకు రాలు వండాన అనితకు డాక్టరేట్ లభించింది. ఆచా ర్య జి.నాగేశ్వర రావు పర్యవేక్షణ లో ఈమె చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అనితకు డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు.

### తెలుగు విభాగంలో వి.డి.వి.ఎస్.ఎల్.ఎస్. సునీతా దేవికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే-జూన్** : ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి వి.డి.వి.ఎస్.ఎల్. ఎస్ సునీత దేవికి డాక్టరేట్ లభించిం ది. ఆచార్య మద్రిబోయిన జయదేవ్ పర్యవేక్షణ లో అర్ధ దశాబ్ది చందమామ పత్రిక - పరిశీలన(1961 -65) అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. చందమామ పత్రిక సమాజానికి నైతిక పరంగా సాహిత్య పరంగా విలువలను ఏ విధంగా అందించిందో ఈ పరిశోధనలో తెలియజేశారు. సునీత దేవి పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో సునీత దేవికి డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## ఆర్ట్స్ కళాశాల హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌గా

# ఆచార్య ఎన్. విజయమోహన్ బాధ్యతల స్వీకరణ



వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో రెక్టార్ ఆచార్య కె.సమత నుండి ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌గా ఉత్తర్వులు అందుకుంటున్న ఆచార్య ఎన్.విజయమోహన్

ఏయూ న్యూస్, (మే–జూన్): ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్స్‌కు చీఫ్ వార్డెన్‌గా ఆచార్య ఎన్. విజయమోహన్ నియమితుల య్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో రెక్టార్ ఆచార్య కె. సమత వీసీ ఛాంబర్‌లో ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను చీఫ్ వార్డెన్‌గా నియమించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

**అభినందనల వెల్లువ**

ఆర్ట్స్ కళాశాల చీఫ్ వార్డెన్‌గా జూన్ 1న ఆచార్య ఎన్. విజయమోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఆర్ట్స్ హాస్టళ్ల విభాగం సూపరింటెండెంట్, ఇతర సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. పూర్వ చీఫ్ వార్డెన్ డాక్టర్ పేటేటి ప్రేమానందంను శాలువా పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.

**ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు రూ.కోటి బకాయిలు**

కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగంలో నాగార్జున హాస్టల్‌కు డాక్టర్ ఎస్. హరనాథ్, సిద్ధార్థ హాస్టల్‌కు వార్డెన్‌గా కె.వి. రమణమూర్తి, శాతవా హన హాస్టల్‌కు డాక్టర్ ఎం.బుజ్జిబాబు, సధర్మ సాధన హాస్టల్‌కు డాక్టర్ కె. రత్నశేఖర్, బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా కృషి చేయాలని చీఫ్ వార్డెన్ విజయమోహన్ సూచించారు. ఇప్పటి వరకూ ఈ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల మెస్ బిల్లులు రూ.కోటి చెల్లించాల్సి ఉంది. వీరందరూ అకాడమిక్ ఇయర్ పూర్తి చేసుకొని ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ బకాయిలు, వెంటనే చెల్లించే విధంగా విద్యార్థులకు సమాచారం పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు కూడా వర్సిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం విద్యార్థులు హాస్టల్‌లో ఉంటున్నారని, వీరంతా క్రమ శిక్షణతో ఉండి ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించాలని కోరారు. అలాగే విద్యార్థులు ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు.

**అభినందనల వెల్లువ**

ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, డాక్టర్ ఎల్‌బి కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్. సాల్మన్ బిన్ని, ఆచార్య బసవయ్య, ఆచార్య సిద్దయ్య, ఏయూ సైకాలజీ పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీనుబాబు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకర రమణమూర్తి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ వాసుదేవరాజు, పరిశోధకులు, ఫణి, వరుణ్, దిలీప్, దయాసాగర్, సూర్యప్రకాష్, వ్యాయామ విద్యా విభాగం సిబ్బంది శ్రీను, నాగరాజు, రవి, డాక్టర్ సీహెచ్. సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.



చీఫ్ వార్డెన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎన్.విజయమోహన్‌ను అభినందిస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్, పూర్వ చీఫ్ వార్డెన్ డాక్టర్ పేటేటి ప్రేమానందం, ఆచార్య ఎన్.ఎ.డి పాల్, ఆచార్య షారోన్ రాజు తదితరులు



ఆర్ట్స్ కాళాశాల చీఫ్ వార్డెన్ ఆచార్య విజయ్‌మోహన్‌ను అభినందిస్తున్న ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు, ఆచార్య కె. బసవయ్య , పూర్వ చీఫ్ వార్డెన్ డాక్టర్ పేటేటి ప్రేమానందం, డాక్టర్ హరనాథ్ తదితరులు



చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్.విజయ్‌మోహన్‌ను అభినందిస్తున్న ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షుడు సుంకర రమణమూర్తి, విద్యార్థులు తదితరులు



ఆచార్య విజయమోహన్‌ను అభినందిస్తున్న వ్యాయామ విద్యా విభాగం కోచ్ డాక్టర్ కె. కృష్ణారెడ్డి తదితరులు అభినందిస్తున్న దృశ్యం



ఆచార్య విజయ మోహన్ ను అభినందిస్తున్న ఏయూ ఆర్ట్స్ కళా శాల హాస్టల్ సూపరింటెండెంట్, మెస్ ఇన్‌ఛార్జి, ఇతర ఉద్యోగులు



ఆచార్య విజయమోహన్‌ను అభినందిస్తున్న ఏయూ వ్యాయామ విద్యా విభాగం సిబ్బంది డాక్టర్ వాసుదేవరాజు, డాక్టర్ జయలక్ష్మి



ఆచార్య విజయమోహన్‌నను అభినందిస్తున్న పరిశోధకులు




ఆచార్య విజయమోహన్‌నను అభినందిస్తున్న డాక్టర్ ఎల్‌బీ కాలేజి వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై.శ్రీనివాసరావు



ఆచార్య విజయమోహన్‌నను అభినందిస్తున్న ఎంపీఈడీ విద్యార్థులు






- సైకిల్‌తో కాలుష్య నివారణ, శారీరక ఆరోగ్యం
- మే 3న ఘనంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం
- ఆర్‌కె బీచ్ కాళీమాత ఆలయం నుండి వైఎంసీఏ వరకూ సైకిల్ ర్యాలీ
- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, మే- జూన్ : ఆజాదీ కా అమృత మహోత్స వ కార్యక్రమంలో భాగంగా జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని బీచ్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఉదయం 6 గంటలకు ఆర్‌కె. బీచ్ కాళీమాత టెంపుల్ నుండి వైఎంసీఏ వరకూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ వినియోగించడం వలన కాలుష్య నివారణతో పాటు, శారీరక ఆరోగ్యం సమకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంట సైకిల్ తొక్కడం ఎంతో మంచిదని సూచించారు. దేశ వ్యాప్తంగా భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర సంఘటన ఆదేశాల మేరకు జూన్ 3న దేశ వ్యాప్తం గా ఆజాదీకా అమృత మహోత్సవంలో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు. విశాఖ నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసుల శాఖ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ఆంధ్రా యూని వర్సిటీ సంయుక్తం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎన్. సూర్యా రావు, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయ మోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, సెట్విస్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి పి. నాగేశ్వరరావు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల కోచ్‌లు భీమ లింగే శ్వర రావు, నాగేశ్వర రావు, డాక్టర్ యుగంధర్, డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ, పరిశోధకులు వరుణ్, ఫణి, దిలీప్, అనూరాధ, సూర్య ప్రకాష్, ఎంపీఈడీ విద్యార్థులు పాల్గొన్నారు.













# ప్రభుత్వ రేషన్ బియ్యంలోనే పోషక విలువలు ఎక్కువ

**ఫోర్టిఫైడ్ బియ్యంపై ఏయూ విద్యార్థుల అధ్యయనం**
**ఐరన్ పుష్కలంగా ఉన్నట్లు పరిశోధనలో స్పష్టం**
**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డికి నివేదిక అందజేత**
**ప్రశంసించిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**






ఏయూ న్యూస్, మే-జూన్ : రాష్ట్ర ప్రభుత్వం పోషకాలతో కూడిని ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో వీటి ప్రాధాన్యతలను ఏయూ ఫార్మశీ విద్యార్థులు అధ్యయనం చేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ రైస్‌తో పాటు, సాధారణ బియ్యం, మార్కెట్‌లో లభించే వివిధ రకాల బియ్యం తీసుకుని వీటిలో ఐనర్ శాతాన్ని గణించారు. ప్రభుత్వం అందించే ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్ పుష్కలంగా ఉందని, ఇది విద్యార్థులకు, ప్రధానంగా విద్యార్థినులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అధ్యయనంలో గుర్తించారు. దీనికి సంబంధించిన నివేదికను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి విద్యార్థులు అందజేశారు.



సమాజ ఉపయుక్తంగా నిలిచే ఇటువంటి అంశాలపై అధ్యయనం చేసిన విద్యార్థులను వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. ఈ దిశగా విద్యార్థులకు మార్గ దర్శకంగా అందించిన ఏయూ పాలక మండలి సభ్యురాలు ఆచార్య కృష్ణ మంజరి పవార్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ పరిశోధనలు జరపాలని సూచించారు. విద్యార్థుల అధ్యయన నివేదికను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు.





ఫోర్టిఫైడ్ బియ్యం తీసుకోవడం వలన సూక్ష పోషకాలతో పాటు మహిళలలో రక్త హీనత నివారణ, నాడీ వ్యవస్థ అభివృద్ధి గర్భిణీలకు ఎంతో ఉపయోగపడతాయని పరిశోధనలో తేలిందన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంతో చేసిన భోజనం వండే పద్దతి తినే పద్దతి, రుచి, సాధారణ బియ్యలాగే ఉంటాయన్నారు. ఈ ఫోర్టిఫైడ్ బియ్యంతో చేసిన ఆహారం ఏ వయసు వారైనా తినవచ్చునని తెలిపారు. పోషకాహార లోపాలను నివారించడానికి ఈ ఫోర్టిఫైడ్ బియ్య ఎంతగానో సహకరిస్తాయని తెలిపారు. ఫోర్టిఫైడ్ అంటే శ్రేష్టమైన ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, కనిజాలను బియ్యానికి అదనంగా చేర్చడాన్ని రైస్ ఫోర్టిఫికేషన్‌గా పేర్కొన్నారు. వీటిలో ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి కీలక సూక్ష్మ పోషకాలను అదనంగా బియ్యంలో చేర్చడం ద్వాఆరా పోషకాహారం అందుతున్నారు. ఏయూ వీసీ ఈ బియ్యంపై పరిశోధనకు నమూనా బియ్యం అందజేశారని, ఈ శ్యాంపిల్‌న్ హెచ్‌పిఎల్‌సి ఇనిస్ట్రిమెంట్ ద్వారా పరీక్షలు చేయగా మంచి న్యూట్రిషన్ కలిగిన బియ్యంగా తమ పరిశోధనలో తేలిందన్నారు. ముందుగా మార్కెట్లో దొరికే వివిధ బ్రాండ్ల బియ్యం తీసుకొని హెచ్‌పిఎల్‌సి ఇనిస్ట్రిమెంట్ ద్వారా పరిశీలించగా ప్రభుత్వం అందిస్తున్న బియ్యంలో ఎక్కువ పోషక పదార్థాలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫార్మసీ విద్యార్థులు పరిశోధకలు సంయుక్తంగా పరిశోధన చేసి, నివేదిక సిద్ధం చేశామన్నారు. ఈ నివేదికను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డికి ద్వారా ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

–డాక్టర్ కృష్ణమంజరి పవార్, కాలేజి ఆఫ్ ఫార్మసీ



ఫార్మసీ కళాశాల డాక్టర్ కృష్ణమంజరి పవార్ సూచనల మేరకు తాము ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యంపై పరిశోధన చేసామన్నారు. ఈ పరిశోధనలో మంచి పోషక విలువలతో పాటు, విటమిన్ బి-12, పోలిక్ అమ్లం ఉన్నట్లు తెలిందని తెలిపారు. చిన్నారులకు, గర్భిణీలకు, వృద్దులకు ఫోర్టిఫైడ్ బియ్యం పరిపూర్ణమైన ఆరోగ్యం ఇస్తుందన్నారు.

–పి. శ్రీకావ్య, ఫార్మసీ విద్యార్థి



ఫోర్టిఫైడ్ బియ్యంపై పరిశోధన చేసిన మాకు డాక్టర్ కృష్ణమంజరి పవార్‌తో పాటు, ఫార్మసీ విభాగంలో పరిశోధకులు, దివ్య, ఇందిర ఇంటర్నేషనల్ స్కాలర్ టార్కిన్ ఎంతగానో సహకరించారన్నారు. ఇలాంటి ప్రాజెక్టు మాకు అందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు చెయ్యడం వలన శిక్షణలో మాకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.

–పి. రాజేశ్వరి, ఫార్మసి విద్యార్థి



ప్రభుత్వం పేదలకు ఇస్తున్న బియ్యం మల్టిపుల్ టైమ్స్ ఎక్విప్‌మెంట్‌తో పరిశోధన చేశామని, వీటితో పాటు, మార్కెట్‌లో దొరికే వివిధ రకాల బ్రాండ్లు, సోనా మసూరి వంటి రకాల బియ్యం తీసుకొని అధ్యయనం చేశామన్నారు. మా అధ్యయనంలో ప్రభుత్వం అందిస్తున్న బియ్యంలోనే ఎక్కువ పోషకాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ పరిశోధనలో మాకు సహకరించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, మేడం డాక్టర్ కృష్ణమంజరి మాకు ఎంతగానో సహకరించారన్నారు.

–పి.సాయికుమార్, ఫార్మసీ విద్యార్థి

## ఏయూ ఇంటర్ యూనివర్సిటీ

# క్రికెట్ పురుషుల జట్టు ఎంపిక



ఏయూ న్యూస్, మే-జూన్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంటర్ యూనివర్సిటీ పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయ మోహన్ క్రికెట్ జట్టును ప్రకటించారు. జట్టు కెప్టెన్ గా హర్షవర్ధన్, వైస్ కెప్టెన్‌గా అవినాష్ వ్యవహరిస్తారని తెలిపారు. జట్టులో 20 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. సౌత్ ఇండియన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పురుషుల పోటీలు చెన్నై హిందుస్థాన్ యూనివర్సిటీలో జూన్ 6 నుండి 16వరకూ జరుగుతాయని తెలిపారు. జట్టు మేనేజర్లుగా డాక్టర్ వాసుదేవ రాజు, దయా వ్యవహరిస్తారని తెలి పారు. ఈ సందర్భంగా ఏయూ వ్యా యామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి క్రీడాకారులను అభినందించారు. సిబ్బంది నాగరాజు, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి

ఏయూ న్యూస్, మే-జూన్ : పర్యావరణ పరిరక్షణకు వివివిగా మొక్కలు నాటాలని ఏయూ ఐఏఎస్‌ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత సిబ్బంది తీసుకోవాలన్నారు. జూన్ 4న ఐఏఎస్‌ఇ ప్రాంగణంలో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు.



## ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దుదాం

**ప్రొఫెసర్ కొండపల్లి పరమేశ్వరరావు**
**ఐసీఎస్ఎస్ఆర్ సీనియర్ ఫెలో ఏయూ**



ఏయూ న్యూస్, మే-జూన్ : పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దుదామని ఐసీఎస్ఎస్ఆర్ సీనియర్ ఫెలో ఆచార్య కొండపల్లి పరమేశ్వరరావు అన్నారు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్లాస్టిక్ అవశేషాలు భూమిలో ఉండిపోయి, భూమిని నిశ్సారంగా చేస్తుందన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో ఆహార పదార్థాలు తీసుకెళ్లడం వలన అనారోగ్యానికి లోనవుతారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు, జంతువులు తింటే ప్రమాదానికి గురవుతాయన్నారు. అలాగే సముద్రంలో ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన తాబేళ్లు, ఇతర జీవరాసులు మృత్యువాత పడుతున్నాయన్నారు. స్వచ్ఛత పరిశుభ్రత, మన ఇంటి నుండే పాటించే విధంగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత వస్తువుల తయారీని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వం తాటి ఆకులతో విసన కర్రలు, గొడుగులు, ఇళ్ల నిర్మాణం చేసే వారని, మంచి ఆరోగ్యంగా ఉండే వారని తెలిపారు. ప్రస్తుతం ప్లాస్టిక్ విరివిగా ఉపయోగించడం వలన అనారోగ్యానికి గురువుతున్నారన్నారు. విస్తరాకులు, కాగితపు సంచులు, గోనె సంచులు, క్లాత్ బ్యాగ్‌లు వాడి ప్లాస్టిక్ నిరోధించాలన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422